క్లుప్తంగా

క్షీరాభిషేకం



నెక్కొండ : వీఏలకు వేతనం పెంపు పట్ల విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వీఓఏ)ల సంఘం మండల అధ్యక్షుడు పోశాల యాకాంబ్రం హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని భారతి మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిల ఫ్లెక్సీకి సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వీఓఏల ప్రస్తుతం వేతనం రూ. 3,900ను రూ. 5వేలకు పెంచారన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి సమ్మెట అనిత, కోశాధికారి కొంకాల సతీష్, సభ్యులు రమ్య, రాధిక, అరుణ, రమణ, ఉమ, కవిత, భిక్షపతి, రంజిత్, చారి, ఉపేందర్, శ్రీనివాస్, రామ్మూర్తితో పాటు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ



చెన్నారావుపేట : గర్భిణులు, చిన్నారులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని సూపర్‌వైజర్ రాధ అన్నారు. ఈ మేరకు మండలంలోని మామిండ్లపల్లి, అమీనాబాద్ అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పోషణ మాసం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, చిన్నారులు, గర్భిణులకు పోషకాహారం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రాధిక, సంధ్యారాణి, ఏఎన్‌ఎం పుష్పలీల, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో బీఆర్‌ఎస్ కార్యకర్త మృతి



శ్రీను (ఫైల్)

నర్సంపేట రూరల్ : గుండెపోటుతో బీఆర్‌ఎస్ కార్యకర్త మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరేందుకు నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి గురువారం వచ్చారు. కార్యక్రమాన్ని ముగించుకుని మల్లంపల్లికి వెళ్తుండగా పట్టణంలోని కమలాపురం క్రాస్‌రోడ్డు వద్దకు చేరుకోగానే నీళ్లు తాగేందుకు వాహనం ఆపి నిగ్గుల శ్రీను (35) కిందకు దిగాడు. వాటర్ బాటిల్ పట్టుకుని ఒక్కసారిగా కుప్పకూలి కిందపడిపోయాడు. వెంటనే స్థానికులు గమనించి అదేవాహనంలో నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆస్పత్రిలో శ్రీను మృతదేహాన్ని సందర్శించి, ఘటనపై కార్యకర్తలతో మాట్లాడి ఆరా తీశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. శ్రీను కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మృతుడికి భార్య శ్రావణి, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణ శివారు తాళ్ల కుంటతండా సమీపంలోని ఎస్సారెస్పీ కాలువలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకొచ్చింది. గమనించిన స్థానికులు వర్ధన్నపేట పోలీసులకు సమాచారం అందించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు కాల్వను సందర్శించారు. వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో వెలికితీయడానికి శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మృతదేహంపై ఎర్ర రంగు చొక్కా, నల్ల ప్యాంట్ ఉందని పోలీసులు తెలిపారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం గ్రామానికి చెందిన కెంచ రాములు ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని గొర్రెల, మేకల పెంపకం సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుండె లింగస్వామి, శ్రీ బీరప్పపాదుపు సంఘం నాయకులు పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొమ్మ బాలకొమురయ్య, పైడిపల్లి అశోక్, కొమ్మ లింగన్న, చంద్రమౌళి, మేడి కుమారస్వామి తదితరులు ఉన్నారు.

నర్సంపేట రూరల్: మహేశ్వరం శివాని పబ్లిక్ స్కూల్‌లో..



నెక్కొండ: రెడ్లవాడ ఆర్టీఎఫ్ స్కూల్‌లో ఉట్టి కొడుతున్న చిన్నారి



నర్సంపేట రూరల్: లక్ష్మీపల్లిలోని న్యూవిజన్ పాఠశాలలో..



ఘనంగా కృష్ణాష్టమి

జిల్లా వ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. కృష్ణాష్టమి సందర్భంగా ఆలయాల్లో వేడుకలను నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఆనందంగా పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట: చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు





కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు




రాయపర్తి: కృష్ణాష్టమి వేడుకల్లో..



దుగ్గొండి: నాచినపల్లి రామాలయంలో..





కన్నయ్య వేషధారణలో చిన్నారులు



వర్ధన్నపేట: పూజలు చేస్తున్న బాధ్యులు

అధైర్యపడకు.. మేమున్నాం



స్నేహితుడి భార్య పార్వతికి ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

నెక్కొండ : వారంతా పదో తరగతి వరకు కలిసి చదువుకున్నారు. కాగా తమతో కలిసి చదివిన స్నేహితుడు అనారోగ్యంతో ఆస్పత్రి పాలయ్యాడు.. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు మేమున్నాం మిత్రమా.. అధైర్యపడకు అంటూ చేయూతనిచ్చారు. మండలంలోని టీకుల కుంట(టీకే) తండాకు చెందిన భూక్యా హేమచందర్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యాడు. దీంతో అతడి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు చికిత్స అందించేందుకు రూ. 5లక్షల నుంచి రూ. 6 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. కాగా నెక్కొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (2003–04) విద్యా సంవత్సరం చదివిన తోటి పూర్వ విద్యార్థులు ఆస్పతికి వెళ్లి పరామర్శించారు. అనంతరం భూక్యా హేమచందర్ భార్య పార్వతికి రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. అతను త్వరగా కోలుకోవాలని వారు ఆశించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు అప్సర్, నరేష్, విజేందర్, రహెమాన్, రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

‘స్వర్ణ దంపతులపై ఆరోపణలు సరికాదు’

పర్వతగిరి : ఎర్రబెల్లి స్వర్ణ దంపతులను విమర్శించే స్థాయి ప్యాకేజీకి అమ్ముడుపోయే నాయకులకు లేదని కాంగ్రెస్ నాయకుడు అబ్బపురి వెంకటేశ్వర్లు, దౌలత్‌నగర్ ఎంపీటీసీ మాలోత్ కాంతమ్మ లాలూనాయక్ విమర్శించారు. దౌలత్‌నగర్‌లో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనిల్‌రావుతో మండల కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసిన దేవయ్య నుంచి డబ్బులు తీసుకుని మోసం చేశాడని మండిపడ్డారు. 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ బలోపేతం కోసం పనిచేస్తున్న ఎర్రబెల్లి స్వర్ణ దంపతులను విమర్శిస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన స్వర్ణకు పర్వతగిరి మండలం నుంచి అతి తక్కువ ఓట్లు పడే విధంగా దయాకర్‌రావుతో కుమ్మక్కైన వ్యక్తులు.. తిరిగి ఆమెపై ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ కాంగ్రెస్ కార్యకర్తలను తన ఇష్టానుసారంగా తిడితే ఎవరు ఊరుకోరోరని, దయాకర్‌రావుకు సన్నిహితంగా ఉన్న వ్యక్తికి మండల అధ్యక్ష పదవి ఇచ్చి పార్టీ ఎంతో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కిసాన్ కాంగ్రెస్ సెల్ ఉపాధ్యక్షుడు ఆడెపు కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎర్రబోయిన సాంబరాజుయాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎత్తుల శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

‘ఎమ్మెల్యే అరూరికి అమ్ముడుపోయిన వరద రాజేశ్వర్‌రావు’

వర్ధన్నపేట నియోజకవర్గంలో వరద రాజేశ్వర్‌రావు ప్రతిపక్షాలకు అమ్ముడుపోతున్నాడని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, నాయకులు గొడుగు భిక్షపతి, భాస్కర్, సునీల్‌రావు మాట్లాడుతూ.. వరదరాజేశ్వర్‌రావు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉంటూ నాలుగుసార్లు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినా దయాకర్‌రావుతో కుమ్మక్కై కాంగ్రెస్‌ను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశం ఉన్నా ఓట్లను చీల్చేందుకు ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు అమ్ముడు పోయాడని మండిపడ్డారు. ఆయనకు దమ్ముంటే వర్ధన్నపేట మండలంలో మెజార్టీ తీసుకురావాలని, లేకుంటే పర్వతగిరిలో అడుగుపెట్టొద్దని హెచ్చరించారు. పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్‌పై అక్రమంగా కేసు పెట్టించడం వరద రాజేశ్వర్‌రావుకే చెల్లిందని, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తుంటే ఆయనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు. నాయకులు కూసం రామచంద్రు, రాఘవులు, కంటెం సుధాకర్, భాస్కర్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామకమిటీ ఎన్నిక



సంగెం : మండల కేంద్రంలో గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నూర వీరస్వామి, కొత్త సుదర్శన్, నూర వీరస్వామి, అధ్యక్షుడిగా ఉండీల శంకర్, ఉపాధ్యక్షుడిగా నూర శ్రీనివాస్, నూర వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల వినోద్ కుమార్, సహాయ కార్యదర్శిగా బెజ్జాల సంపత్, కోశాధికారిగా గోపిరెడ్డి కృష్ణకుమార్, ఆర్గనైజర్‌గా గోలి అశోక్, కార్యవర్గ సభ్యులుగా కొత్త కుమారస్వామి, తంగెళ్ల సంపత్, భూపతి మహేందర్, ఉండీల మల్లికార్జున్, ప్రభాకర్‌ను ఎన్నుకున్నారు.

ఉచిత వైద్యశిబిరం



చెన్నారావుపేట : సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సరోజ తెలిపారు. ఈ మేరకు మండలంలోని గొల్లపల్లి, కందిగడ్డ తండా, బూరుగుకుంట తండా గ్రామాలలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురుగు నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది క్రమంగా శానిటేషన్ చేయాలని, దోమల మందు పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ వెంకటేశ్వర్‌రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ సూపర్‌వైజర్ రామెల్, సిబ్బంది శివాజీ, వెంకట్‌రెడ్డి, లలిత, సుధారాణి, పుష్పలీల, శ్వేత, జమున, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

పరామర్శ

పర్వతగిరి : మండల కేంద్రానికి చెందిన వర్ధినేని పాపారావు తల్లి అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మృతురాలి చిత్ర పటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



పర్వతగిరి: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రమేశ్

గబ్బెట వెంకటయ్య మృతి పార్టీకి తీరనిలోటు

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గబ్బెట వెంకటయ్య మృతి చెందాడు. కాగా బీఆర్‌ఎస్ నాయకుడు వెంకటయ్య మృతి పార్టీకి తీరని లోటని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. కాగా వెంకటయ్య మృతదేహానికి గురువారం పూలమాల వేసి కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైస్ చైర్మన్‌కు పరామర్శ

చెన్నారావుపేట : రోడ్డు ప్రమాదంలో గాయపడి వరంగల్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చెన్నారావుపేట సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ బీఆర్‌ఎస్ మండల నాయకులు బాల్నె వెంకన్న, కొండవీటి ప్రవీణ్‌కుమార్‌లు గురువారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



వర్ధన్నపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

వర్ధన్నపేట : భారత్ జోడో యాత్ర చేపట్టి ఏడాది పూర్తైన సందర్భంగా గురువారం వర్ధన్నపేట పట్టణంలో మాజీ ఐపీఎస్ అధికారి, కాంగ్రెస్ నేత కే.ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ వర్ధన్నపేట అంబేడ్కర్ సెంటర్‌లో తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వర్ధన్నపేట పట్టణంలో పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు, అదే విధంగా వర్ధన్నపేట–జఫర్‌గడ్ రోడ్డులో భారీ ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కే.ఆర్ నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంపెల్లి దేవేందర్‌రావు, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, ఎద్దు సత్యనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే యువతకు భవిష్యత్



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో దొంతి మాధవరెడ్డి

నల్లబెల్లి : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే యువతకు బంగారు భవిష్యత్ ఉంటుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని గొల్లపల్లిలో యువసేన యూత్ కమిటీకి చెందిన పలువురు మాధవరెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన చరిత్ర ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు పెండెం రామానంద్, చిట్యాల తిరుపతి రెడ్డి, పాల్వాయి శ్రీనివాస్, బానోత్ లక్ష్మణ్ నాయక్, వేముల సాంబయ్య గౌడ్, కర్నాకంటి పార్వతమ్మ, చార్ల శివారెడ్డి, మాలోత్ అంజలి, పురుషోత్తం సురేష్, బేతి భరత్, భూక్యా బావుసింగ్, నల్లగొండ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు అందని నష్టపరిహారం



నర్సంపేట: వినతిపత్రం ఇస్తున్న నాయకులు



చెన్నారావుపేటలో.. గోపాల్‌నాయక్



నల్లబెల్లి: మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

నర్సంపేట : వడగళ్ల వర్షాలతో నష్టపోయిన రైతుల ఎంపికలో అవకతవకలకు పాల్పడిన వ్యవసాయ అధికారులను సస్పెండ్ చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయ అధికారికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం నష్టపోయిన రైతుల జాబితాను ప్రభుత్వం విడుదల చేయగా అందులో అధికార పార్టీ నాయకులు, వారి కుటుంబ సభ్యుల పేరున భూములు లేకపోయిన వారికి లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కుల రూపంలో వచ్చినట్లు జాబితాలో ఉందన్నారు. అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి అసలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యకరమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఈరెల్లి రామచందర్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమా అశోక్, జిల్లా నాయకులు గొర్రె మొగిలి పాల్గొన్నారు.

దుగ్గొండి : ప్రభుత్వం ప్రకటించిన పంట నష్టపరిహారం జాబితాలో అర్హులైన రైతులకు అన్యాయం జరిగిందని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులు బీఆర్‌ఎస్ నాయకులకు వారి కుటుంబ సభ్యులకు రైతుబంధు సమితి సభ్యులకు వారి బంధువుల పేర్లు మాత్రమే చెక్కుల పంపిణీ లిస్టులో వచ్చాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, పెండ్యాల రాజు, బుర్రి సునీత, నరిగె ప్రవీణ్, రత్నాకర్‌రెడ్డి, ఎడెల్లి శ్రీనివాసరెడ్డి, నర్సింహారెడ్డి, మాదాసి సాంబయ్య, ధంజ్యానాయక్, వెండి సక్కుబాయి, కోతి మమత, రామారావు, జయరాంనాయక్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

చెన్నారావుపేట : పంట నష్టపోయిన ప్రతీ రైతుకు పరిహారం అందించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు చెక్కుల పంపిణీ విషయంలో నిర్లక్ష్య ధోరణి అవలంభించిన వ్యవసాయ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మొక్కజొన్న, మిర్చి, వరి పంటలు దెబ్బతిన్న రైతులకు కాకుండా పంటలు వేయని రైతులకు కూడా నష్టపరిహారం రావడంలో అధికారుల నిర్లక్ష్యం కనబడుతుందన్నారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని ఎడల రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, మంద యాకయ్య, రమేష్, సర్పంచ్‌లు సి.రమేష్, తప్పెట రమేష్, నాయకులు పాల్గొన్నారు.

రైతులందరికి నష్టపరిహారం అందించాలి

నల్లబెల్లి : అర్హులైన రైతులకు పంట నష్టపరిహారం చెక్కులు ఇచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వైనాల అశోక్, మాలోత్ చరణ్ సింగ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, ఎన్ఎస్‌యూఐ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు బేతి భరత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బావుసింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, క్లస్టర్ ఇంచార్జీలు చిట్యాల ఉపేందర్ రెడ్డి, జెట్టి రాంమూర్తి, బత్తిని మల్లయ్య, నాయకులు నల్లగొండ సుధాకర్, వైనాల పవన్, ఇమ్మడి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.